గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్

సి.ఎమ్.ఏ.నెం.374/2016 లోని

సి.ఎం.ఎ.ఎమ్.పి.నెం.1192 మరియు1214/2016

తేదీః 05.08.2016

మధ్య:

కులుసు విజయ మాధురి ------అప్పీలుదారు

మరియు

కులుసు వెంకట సత్యనారాయణ -------- ప్రతివాది

అప్పీలుదారు తరపు న్యాయవాదిః శ్రీ జి. విజయబాబు

ప్రతివాది తరపు న్యాయవాదిః శ్రీ సోమాంచి వెంకటేశ్వర్లు

న్యాయస్థానము ఈ క్రింది తీర్పును వెలువరించినది: –

ఉమ్మడి ఉత్తర్వు:–(తీర్పు రాసి వెలువరించినవారు గౌరవనీయ న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి)

సీనియర్ సివిల్ జడ్జి, మంగళగిరి, కోర్టులోని హెచ్ .ఎం.ఓ.పి.నెం.74/2014లో ప్రతివాది, అందులో ఆమెకు మరియు ప్రతివాదికి మధ్య వివాహమును రద్దు చేయుచూ ఇచ్చిన డిక్రీ వలన వ్యధితుడై, సివిల్ మిస్లేనియస్ అప్పీలును దాఖలు చేసెను.

సి.ఎమ్.ఏ.పెండింగులో ఉండగా, సి.ఎమ్.ఏ.ని ఉపసంహరించుట కొరకు, కక్షిదారులు సి.ఎమ్.ఎ.ఎమ్.పి.నెం.1192/2016 ని దాఖలు చేసినారు.ఈ అప్లికేషనుతో పాటుగా, ఉమ్మడి విజ్ఞప్తి మరియు తేది.31-07-2016 గల రాజీ షరతుల విజ్ఞాపనను కూడా వారు దాఖలు చేసినారు.

తేది.02-08-2016న ఈ అప్లికేషన్ మా సమక్షమునకు వచ్చినప్పుడు, పరస్పర అంగీకారముతో వివాహమును రద్దు చేయుట కొరకు, డిక్రీని మంజూరుచేయుటకు హెచ్.ఎమ్.ఓ.పి. 74/2015లోని నివేదన సవరణ కొరకు అధికారిక దరఖాస్తును వేయవల్సియుండునని ఈ న్యాయస్థానం భావించినది.ఆ రోజున,

ఇరువురు కక్షిదారులు వ్యక్తి గతంగా హాజరైనారు, రాజీ విజ్ఞాపన షరతులకు లోబడి పరస్పర అంగీకారముతో, వారి వివాహమును రద్దు చేయుటకు వారు వారి అంగీకారమును వెల్లడించినారు. వారి యొక్క హాజారీని సడలించుచూ, ఓ.పి.లో నివేదనను సవరించుట కొరకు ప్రత్యేక దరఖాస్తును దాఖలు చేయుటకు కక్షిదారులకు వీలు కల్పించుట కొరకు, ఈ న్యాయస్థానం ఈ రోజుకు కేసును వాయిదా వేసినది. ఆ ప్రకారంగా, హెచ్.ఎం.ఓ.పి. దాఖలు చేసిన ప్రతివాది,హెచ్.ఎం.ఓ.పి.లోని నివేదనను "హిందూ వివాహ చట్టం, 1955, సెక్షన్ 13 (బి) క్రింద, తేది.31-07-2016 గల పరిష్కార విజ్ఞాపనలోని షరతులు మరియు నిబంధనలకు లోబడి, పరస్పర అంగీకారము ద్వారా డిక్రీ ఇచ్చుటకు" అని సవరించుటకు ప్రతివాది అనుమతి కోరుతూ, సి.ఎమ్.ఎ. ఎమ్.పి. నెంబరు.1214/2016 ను దాఖలు చేసెను.

పై వాస్తవములను దృష్టిలో ఉంచుకుని, సి.ఎమ్.ఎ.ఎమ్.పి.నెం. 1214/2016 అనుమతించబడింది.ఫలితంగా, తేది.01-02-2016 తీర్పు మరియు డిక్రీలు, తేది. 31-07-2016 గల రాజీ విజ్ఞాపనలోని షరతులపై పరస్పర అంగీకారము ద్వారా విడాకులు, అనుమతిస్తూ, మరియు 1955, హిందూ వివాహ చట్టం, సెక్షన్ 13 (బి) క్రింద హెచ్.ఎం.ఓ.పి.74/2015 ను సవరించబడినది.

ఆ ప్రకారంగా, సి.ఎమ్.ఎ.నెం.374/2016 మరియు సి.ఎమ్.ఎ. ఎమ్.పి.1192/2016 లు పరిష్కరించబడినవి.

ఫలితంగా, మధ్యంతర ఉపశమనం కొరకు, పిటిషనరు వేసిన సి.ఎమ్.ఎ.ఎమ్.పి. 737/2016, నిష్ఫలమైనదిగా పరిష్కరించబడినది.

..............................................

న్యాయమూర్తి సి.వి.నాగార్జున రెడ్డి

..............................................

న్యాయమూర్తి జి.శ్యామ్ ప్రసాద్

తేదీః 5 ఆగస్టు 2016